# Kakatiya college to conduct free CPGET coaching

STATE BUREAU
Warangal Urban

**The classes will be held in online mode from second week of August to third week of September for the benefit of economically poor students**

The Department of Chemistry at Kakatiya Government College (KGC) in Hanamkonda will conduct free coaching classes for MSc (Chemistry) Entrance, CPGET-2021. The classes will be held in online mode from second week of August to third week of September, said S Ganapathi Rao, Principal (FAC). The students who attended the coaching last year secured four ranks, including the first rank in the CPGET-2020 in Telangana.

"As we conducted free online coaching for the Joint Admission test for Masters (JAM)-2021 for admission into the Master of Science and other post-graduate science programmes at Indian Institutes of Technology, Indian Institute of Science and National Institutes of Technology from Jan 8 to Feb 12, 2021 via online, two students secured seats in IITs, two students in NITs and two are in the waiting list," programme coordinator and head, Department of Chemistry, Dr B Ramesh said, adding that they were also running a YouTube channel for the benefit of the students.

The channel 'CHEMISTRY KGC' has 1.05k subscribers so far. "We are offering the coaching for the benefit of the students from poor financial backgrounds without even taking the registration fee," Ramesh added. In addition to senior lecturers Dr B Ramesh, Kandala Satyanarayana, Dr Vasam Sreenivas, P Sumalatha, K Suneetha, Dr Ravula Mogili, K Vani, Alishala Ashok, K Jagadesh Babu, expert resource persons are drawn from NIT-Warangal, Osmania University, Kakatiya University and other Government Degree Colleges across the State.

CPGET-2021 is a State-level Common Post Graduate Entrance Test conducted by Osmania University. The entrance exam of CPGET 2021 will offer admission to PG and 5-year integrated programmes in Osmania University, Kakatiya University, Telangana University, Mahatma Gandhi University, Palamuru University, Satavahana University and Jawaharlal Nehru Technological University and all its affiliated for the academic year 2021-2022.

Outgoing final year students of the science stream of any college can attend the programme. Classes will be arranged for Inorganic Chemistry, Organic Chemistry, Physical Chemistry and specialised topics.

**Telangana Today** 08.08.2021

# ఎంఎస్సీ ర్యాంకర్లకు ఘన సన్మానం




ర్యాంకర్లను సన్మానిస్తున్న కేడీసీ అధ్యాపకులు

కేయూ క్యాంపస్, అక్టోబరు 23: ఎంఎస్సీ కెమిస్ట్రీ ఎంట్రెన్స్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను శనివారం హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో కరీంనగర్ ప్రభుత్వ బాలికల కళాశాలకు చెందిన నేరేళ్ళ నందిని, కేడీసీకి చెందిన గంగారి శ్రీనివాస్, పులిప్రీతి, మార్త రోషిణి, బి. రాజు. పింగిళి కళాశాలకు చెందిన ముప్పుల దీపికలున్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం, రసాయనశాస్త్ర విభాగాధిపతి రమేశ్, అధ్యాపకులు సత్యనారాయణ, డాక్టర్ వాసం శ్రీనివాస్, డాక్టర్ పి.సుమలత, అలిశాల అశోక్, కె.సునిత, డాక్టర్ రావుల మొగిలి, కె.జగదీశ్‌బాబులున్నారు.

Telangana Today
22-Oct-21
FOR LOCAL TO GLOBAL NEWS

# KGC free coaching yields good results in TS CPGET

STATE BUREAU
Warangal

Students, who attended the free online coaching classes conducted by the Kakaitya Government College (UG and PGH), Hanamkonda, for the entrance exam for admission into the M SC (Chemistry) course in the State universities (CPT-GET-2021) secured 4,5,6 and 10 ranks in CPGET-2021, according to programme coordinator and Head, Department of Chemistry, Dr B Ramesh.

Speaking to Telangana Today, Dr Ramesh said that the students, who attended the online free coaching classes conducted from August 16 to September 17 for 30 days by expert teachers, also achieved 11,12,13,14 and 20 ranks and more than 25 ranks below 100.

"While Nerella Nandini of Government Degree College for Women, Karimnagar, secured the 4th rank, A Mallesh of Saifabad PG Collge, OU, got 5th rank, M Jalendher of Tribal Welfare Residential College, Karimnagar, secured the 6th rank and Tallapally Ramya of Koti Women's College, OU," he said, adding that a total of 300 students attended the classes via zoom and appeared for the tests during the coaching classes.

Principal Dr K Mallesham congratulated the students for securing top ranks in the CPGET -2021.


ఈనాడు
epaper.eenadu.net
6 ఈనాడు

# ఉచిత శిక్షణ.. ఉత్తమ ర్యాంకులు..!

**విద్యానగర్, న్యూస్‌టుడే:** ప్రభుత్వ కళాశాలలు పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత అవకాశాలు రావాలనే సంకల్పంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ విద్యార్థులకు సైతం ఉన్నత విద్యలో అవకాశాలు మెండుగా రావాలనే లక్ష్యంతో హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు పదేళ్ల కిందట మహోన్నత ఆశయానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వివిధ విశ్వవిద్యాలయాల్లో పీజీ రసాయన శాస్త్రంలో ప్రవేశాలకు నిర్వహించే పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఈ ఏడాది కరోనా నేపథ్యంలో ఆఫ్‌లైన్ తరగతులకు అవకాశం లేకపోవడంతో ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వగా పలువురు విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు లభించాయి. మొదటగా అధ్యాపకులు బి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పదేళ్ల కిందట అధ్యాపక బృందం ప్రారంభించగా ఆ తరువాత డాక్టర్ కె.సోమిరెడ్డి, డాక్టర్ బి.సురేష్‌బాబు, డాక్టర్ బి.చంద్రమౌళి కొనసాగించారు.




ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తున్న అధ్యాపకుడు




## యూట్యూబ్‌లోనూ అందుబాటులో పాఠాలు..

కరోనా నేపథ్యంలో ఈ ఏడాది 30 రోజుల పాటు ఆన్‌లైన్ పద్ధతిలో అత్యుత్తమ ప్రణాళికతో అనుభవం, అంకితభావం గల అధ్యాపకులతో ఉచిత శిక్షణ అందించారు. ఇందులో శిక్షణ తీసుకున్న విద్యార్థులు సీపీగేట్-2021 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 4, 5, 6, 10, 11, 17, 20, ఉత్తమ ర్యాంకులతో పాటు మరి కొంతమంది విద్యార్థులు సైతం క్యాంపస్ కళాశాలల్లో సీటు వచ్చేలా ర్యాంకులు తెచ్చుకున్నారు. విద్యార్థులకు మరింత ఉపయోగపడేలా కెమిస్ట్రీ కేజీసీ యూట్యూబ్ ఛానల్‌లో వీడియో పాఠాలను సైతం అందుబాటులో ఉంచారు. నమూనా పరీక్షలు నిర్వహించారు.

## బోధనా బృందం ఇదే...

కాకతీయ ప్రభుత్వ కళాశాల రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఈ ఏడాది నిర్వహించిన ఉచిత శిక్షణ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం ఛైర్మన్‌గా, రసాయన శాస్త్ర విభాగం శాఖాధిపతి డాక్టర్ బి.రమేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. కేడీసీ అధ్యాపకులు కందాల సత్యనారాయణ, వాసం శ్రీనివాస్, పి.సుమలత, అలిశాల అశోక్, కె.సునీత, రావుల మొగిలి, కె. జగదీష్‌బాబు, ఇతర కళాశాల అధ్యాపకులు బి.కవిత, ఎస్. ప్రభాకర్, ఎం. అరుణ, బి.ఉపేందర్ రెడ్డి, దయానంద్‌రెడ్డి, ప్రణీత, కరుణకర్, సత్యనారాయణ గౌడ్, డి.భాస్కర్‌రావు బోధించారు.

## బోధన విధానం బాగుంది..



**- నేరెళ్ల నందిని, 4వ ర్యాంకు**

కరీంనగర్‌లోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ పూర్తి చేశా. ఉత్తమ విశ్వవిద్యాలయంలో పీజీ సీటు సాధించాలనే తపనతో కేడీసీ నిర్వహించిన ఉచిత ఆన్‌లైన్ శిక్షణలో తరగతులు విన్నా. నాకు బాగా ఉపయోగపడ్డాయి. అధ్యాపకులు చెప్పిన విధానం బాగుంది. పీహెచ్‌డీ చేసి ఉన్నత స్థాయిలో స్థిరపడాలనేది నా ఆశయం.

## రాష్ట్ర స్థాయి ర్యాంకు స్ఫూర్తినిచ్చింది...



**- అచ్చిన మల్లేష్, 5వ ర్యాంకు.**

మాది నల్లగొండ జిల్లా. హైదరాబాద్‌లోని సైఫాబాద్ కళాశాలలో డిగ్రీ చదివా. సీనియర్ విద్యార్థులు ఉచిత శిక్షణ గురించి చెప్పారు. దాంతో నేను కూడా శిక్షణలో తరగతులు విన్నాను. వారు చెప్పిన మెలకువలు సైతం నాకు బాగా ఉపయోగపడ్డాయి. రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు రావడం ఎంతో స్ఫూర్తినిచ్చింది.

## ఎంతో మందికి మేలు..



**- ఎం. జితేందర్, 6వ ర్యాంకు**

విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా ఉచిత శిక్షణను ప్రారంభించడం ఎంతో మంది విద్యార్థులకు మేలు చేసింది. కరోనా నేపథ్యంలో ఆఫ్‌లైన్ శిక్షణ సాధ్యం కాకపోవడంతో విద్యార్థుల ప్రయోజనం దృష్ట్యా ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇవ్వడం గొప్ప విషయం. పలువురి అధ్యాపకుల పాఠాలు వినే అవకాశం లభించింది. నాకు రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు రావడం గర్వంగా ఉంది.

## కష్టానికి తగిన ఫలితం..



**- డాక్టర్ బి.రమేష్, శిక్షణ కార్యక్రమ సమన్వయకులు**

కరోనా నేపథ్యంలోనూ ఉచిత శిక్షణను ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈఏడాది ఆన్‌లైన్ విధానంలో శిక్షణ ఇచ్చాం. మా కళాశాల అధ్యాపకులతోపాటు రాష్ట్రంలోని వివిధ కళాశాలల అధ్యాపకులు కూడా ఇందులో బోధించారు. 600 మంది విద్యార్థులు పాల్గొనగా పలువురు ర్యాంకులు సాధించగా దాదాపు 300 మందికి వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పీజీ సీట్లు వచ్చే అవకాశం ఉంది. కష్టానికి సరైన ఫలితం వచ్చింది.

## మరిన్ని పరీక్షలకు శిక్షణ ఇస్తాం..



**- డాక్టర్ కొప్పుల మల్లేశం, ప్రిన్సిపల్.**

మా కళాశాల రసాయన శాస్త్రం ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత శిక్షణ వందలాది మంది విద్యార్థులకు ఉపయోగపడుతుంది. ఇదే స్ఫూర్తితో సివిల్స్, గ్రూప్స్ లాంటి పరీక్షలకు సైతం ఉచిత శిక్షణను ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. అధ్యాపకుల సేవలు విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.

Date : 16/11/2021 EditionName : TELANGANA( HANUMAKONDA ) PageNo :

Cover story in ENADU, Dailyabout CPGET-2021 State 4th, 5th and 6th Rankers

Telangana Today

11-Oct-20 | Hyderabad | Telangana | Hyd Today | School Today | Supplements | Pages | Help

# Free coaching for MSc entrance draws huge response

STATE BUREAU
Warangal Urban

A total of 870 students from various government and private colleges have registered for the free coaching classes to be conducted online up to October 30.

Free coaching for MSc (Chemistry) Telangana State-level Common Post Graduate Entrance Test (CPGET-2020) is being organised by Department of Chemistry, Kakatiya Government College (KGC), Hanamkonda. The coaching classes were inaugurated by Principal, S. Ganapathi Rao here on Friday.

**OU to hold CPGET**

CPGET- 2020 is conducted by Osmania University for admissions into various post-graduate (PG) courses, PG Diploma courses offered by Osmania, Kakatiya, Telangana, Mahatma Gandhi, Palamuru, Satavahana and Jawaharlal Nehru Technological Universities for the academic year 2020-2021. Programme coordinator and Head, Department of Chemistry Dr B Ramesh said that an unusual response had been received from the students.

"In addition to college faculty Dr B Ramesh, Kandala Satyanarayana, Dr Vasam Sreenivas, P Sumalatha, K Vani, Ashok Alishala, K Suneetha, Dr R Mogili, K Jagadeesh Babu, resource persons from other government colleges are drawn for the coaching. They are Dr Nomula Yogi Babu, Dr B Upender Reddy, P Ramesh, Dr M Aruna, Dr B Kavitha, B Balaraj, T Karunakar, Dr Vipluv Dutt Shukla, Dr A Dayanand," he added.

DECCAN Chronicle
THE LARGEST CIRCULATED ENGLISH DAILY IN SOUTH INDIA
KARIMNAGAR | THURSDAY | 1 OCTOBER 2020

SHORT TAKES

## FREE COACHING AT KGC FOR M.SC ENTRANCE TEST

DC CORRESPONDENT
WARANGAL, SEPT. 30

The Department of Chemistry, Kakatiya Government College, Hanamkonda will conduct free coaching classes for M.Sc. (Chemistry) Entrance, CPGET-2020.

The classes will be held online from 9 October to 30, 2020. CPGET is the Telangana state-level Common Post Graduate Entrance Test (CPGET) – 2020 conducted by Osmania University for admissions into various P. courses, P.G. Diploma courses offered by Osmania, Kakatiya, Telangana, Mahatma Gandhi, Palamuru, Satavahana and Jawaharlal Nehru Technological Universities for the Academic year 2020-202.

Outgoing final year students of science stream of any college in the state can attend the programme.

In addition to the college faculty Dr B. Ramesh, Kandala Satyanarayana, Dr Vasam Sreenivas, A. Ashok, K. Suneetha, Dr R. Mogili, K. Jagadeesh Babu; are the resource persons drawn from the Government Degree Colleges across the state. For details, students may contact the programme coordinator and head, department of chemistry, Dr B. Ramesh over the phone (98669 62589). Students should register their names by October 2, 2020.

## కేడీసీలో శిక్షణ పొందిన వారికి పీజీ ఎంట్రెన్స్ ర్యాంకులు


ప్రశాంతి


శృతి


వైష్ణవి

విద్యారణ్యపురి: హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ తీసుకున్న పలువురు తెలంగాణలోని ఏడు విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రెన్స్‌లో ర్యాంకులు సాధించారు. కేడీసీ కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యాన ఆన్‌లైన్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 850 మంది శిక్షణ పొందారు. రెండు రోజుల క్రితం ఉస్మానియా యూనివర్సిటీ కామన్ పీజీ ఎంట్రెన్స్ ఫలితాలను వెల్లడించగా, కేడీసీలో శిక్షణ పొందిన హైదరాబాద్‌కు చెందిన ప్రశాంతి 84 మార్కులతో రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సాధించారు. అలాగే, కామారెడ్డికి చెందిన ఎల్.సాయికుమార్ 82 మార్కులతో నాలుగో ర్యాంకు, హన్మకొండకు చెందిన ఎ.శృతి 80 మార్కులతో ఐదో ర్యాంకు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్.వైష్టవి 79 మార్కులతో ఆరో ర్యాంకు సాధించారని అధ్యాపకులు తెలిపారు. మొత్తంగా 100లోపు ర్యాంకులు 23 మంది సాధించగా, 120 మందికి పైగానే సీట్లు సాధించే అవకాశముందని కేడీసీ కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ రమేష్‌బాబు తెలిపారు.


సాయికుమార్

సాక్షి వరంగల్
Sun, 10 January 2021
https://epaper.sakshi.com/c/57636491

# ఉచిత శిక్షణ.. ఉత్తమ ర్యాంకులు



**● విద్యార్థులకు వరంలా మారిన కేడీసీలోని శిక్షణ కేంద్రం**

**● ఈసారి ఆన్‌లైన్‌లో బోధించిన అధ్యాపకులు**

> విశ్వవిద్యాలయాల్లో పీజీ చదవడమనేది చాలా మంది విద్యార్థుల కల. అయితే ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధిస్తేనే అది నెరవేరుతుంది. ముఖ్యంగా రసాయన శాస్త్రంలో పోటీ ఎక్కువగా ఉంటుంది. చాలా మంది ప్రైవేట్ శిక్షణ సంస్థలకు వెళ్తుంటారు. కానీ పేద విద్యార్థులు వెళ్లలేకపోతున్నారు. ఇది గమనించిన హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల(కేడీసీ) రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు ఉచిత శిక్షణను ప్రారంభించారు. 11 ఏళ్లుగా కొనసాగిస్తున్నారు. ఈసారి కరోనా నేపథ్యంలో ఆన్‌లైన్‌లో శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ర్యాంకులు తెచ్చుకునేలా చేశారు.

న్యూస్‌టుడే, విద్యానగర్

కొవిడ్ కారణంగా రాష్ట్రంలో శిక్షణ సంస్థలు మూతపడ్డాయి. కానీ కేడీసీలోని అధ్యాపకులు మాత్రం ప్రత్యేక పరిస్థితుల్లోనూ కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. గతేడాది సెప్టెంబరు 9 నుంచి నవంబరు 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో కోచింగ్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 250 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. ప్రతి చాప్టర్‌కు పరీక్షలు, రెండు గ్రాండ్ టెస్టులను నిర్వహించారు. యూట్యూబ్‌లో 49 వీడియోలను సైతం విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. అలాగే సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు.

**ర్యాంకుల పంట:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నింటికీ కలిపి కామన్ పీజీ సెట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించింది. గతేడాది డిసెంబరులో పరీక్షలు జరిగాయి. ఫలితాలు ఈనెల 7వ తేదీన వచ్చాయి. ఈ ఫలితాల్లో రసాయన శాస్త్ర విభాగంలో కేడీసీలో శిక్షణ తీసుకున్న విద్యార్థులకు మంచి ర్యాంకులు వచ్చాయి. ర... మొదటి ర్యాంకు ఎస్.ప్రశాంతి, 4వ ర్యాంకు ఎల్.సాయికుమార్, 5వ... ఎ.శ్రుతి, 6వ ర్యాంకు ఆర్. వైష్ణవి సొంతం చేసుకున్నారు. 120 మంది వివిధ ర్యాంకులు సాధించారు.

**బోధించింది వీరే..:** ఆన్‌లైన్ శిక్షణకు సమన్వయకర్తగా కేడీసీ రసాయన శాస్త్ర విభాగం శాఖాధిపతి డాక్టర్ బి.రమేష్ వ్యవహరించారు. అధ్యాపకులు కందాల సత్యనారాయణ, డాక్టర్ వాసం శ్రీనివాస్, పి.సుమలత, డాక్టర్ కె.వాణి, ఎ.అశోక్, కె.సునీతా, డాక్టర్ ఆర్.మొగిళి, కె.జగదీష్‌బాబుతో పాటు నిట్ అధ్యాపకులు డాక్టర్ బి.శ్రీనివాస్, కేయూ నుంచి డాక్టర్ బి.కవిత బోధించారు.

## సవాల్‌గా తీసుకున్నాం

**- డాక్టర్ బి.రమేష్, శిక్షణ సమన్వయకర్త**



కొవిడ్ నేపథ్యంలో ఉచిత శిక్షణను నిర్వహించడం పెద్ద సవాల్‌గా అనిపించింది. కానీ అధ్యాపకులందరూ ముందుకు వచ్చారు. వారి సహాయ సహకారంతో ఆన్‌లైన్‌లో విజయవంతంగా శిక్షణ ఇచ్చాం. మా కష్టానికి ఫలితంగా ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు వచ్చాయి. చాలా సంతోషంగా ఉంది. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరింత సమర్థంగా నిర్వహిస్తాం.

## రాష్ట్రస్థాయిలో 1వ ర్యాంకు



**-ఎస్.ప్రశాంతి**

మాది వనపర్తి. హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో బీఎస్సీ పూర్తి చేశాను. రసాయన శాస్త్రంలో పీజీ చేయాలని ఉంది. హన్మకొండలోని కేడీసీ వారు నిర్వహించిన ఆన్‌లైన్ శిక్షణ నాకు ఎంతో ఉపయోగపడింది. ఇందులో అధ్యాపకుల బోధన విధానం, నిర్వహించిన పరీక్షలు నాలో నైపుణ్యాలు పెరిగేలా చేశాయి. సీపీజీఈటీ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు రావడం చాలా గర్వంగా ఉంది. ఈ ర్యాంకు నా కెరీర్‌కు మలుపుగా భావిస్తున్నాను.

## మంచి అవకాశం



**-ఎల్.సాయికుమార్**

నేను కామారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివాను. రసాయన శాస్త్రంలో పీజీ సీటును మంచి విశ్వవిద్యాలయంలో సాధించాలి అంటే సీపీజీఈటీలో ఉత్తమ ర్యాంకు తెచ్చుకోవాలి. కొవిడ్ కారణంగా ఈ సంవత్సరం ఎలాంటి శిక్షణ సంస్థలు ఉండవని అనుకున్నాను. కానీ కేడీసీలోని అధ్యాపకులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఆన్‌లైన్‌లో ఉచితంగా శిక్షణను అందించారు. ఇది నాలాంటి విద్యార్థులకు వరం. ఆన్‌లైన్ శిక్షణలో పాల్గొనడం ద్వారా 4వ ర్యాంకు వచ్చింది.

## సృజనాత్మక బోధన బాగు

**- ఎ.శ్రుతి**



మాది నర్సంపేట. హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాలలో బీఎస్సీ పూర్తి చేశాను. ఆన్‌లైన్ శిక్షణలో పాల్గొనడం ద్వారా నాకు ప్రవేశ పరీక్షలో ప్రశ్నలకు వేగంగా సమాధానాలను గుర్తించే విధానంతో పాటు ఎంతో విలువైన సూచనలు సలహాలు లభించాయి. ఇదే నాకు రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు తెచ్చేలా చేసింది. శిక్షణలో రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది విద్యార్థులు పాల్గొనడం, వారికి అనుభవం కలిగిన అధ్యాపకులు ఎంతో సృజనాత్మకంగా బోధించడం చాలా బాగుంది.

Cover story in ENADU, Daily about CPGET-2020 State 1st, 4th, 5th and 6th Rankers